01ATP04F_01ATP04F.qxd 04-12-2024 PM 11:25 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 05 డిశంబర్ 2024 | పేజీలు : 04


# అనర్హులను అందలమెక్కించడానికి రంగం సిద్ధం

- మినీ కేంద్రాలను మెయిన్‌లుగా రూపుదిద్దేందుకు మొదలైన జాతర
- భారీ లాబియింగ్‌కు తెరలేపిన ఆ శాఖ అధికారి
- వైసిపి రంగు పూసుకున్నవారికి పెద్దపీట



**కదిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా రూపుదిద్దేందుకు పకడ్బందీగా చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అధికారులతో మినీలను మెయిన్‌లుగా చేయడా నికి కావలసిన వనరులు ఇతర సౌకర్యాలను దీంతో పాటుగా జనాభా దామాష ప్రకారం ఏయే కేంద్రాలకు అర్హత ఉంటుందోనన్న ప్రక్రియలో భాగంగా ఆయా మినీలను పరిశీలించి విచారించవలసిందిగా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా పరిధిలోని ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారి జిల్లా వ్యాప్తంగా మినీ కేంద్రాలను తనిఖీ చేస్తూ తన జేబులు నింపుకుంటోందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మినీలను మెయిన్‌లుగా మారుస్తూ మెమో నెంబర్ 1620676/19.09.2024 తేదీన ఇచ్చినట్లుగా తెలు స్తోంది. జీవోలోని నివేదిక ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 6837 మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మారే ్చందుకు ఆ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లుగా స్పష్టమైన సమాచారం విడుదల అయింది. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ప్రాజెక్టుల పరిధిలో 2824 కేంద్రాలు ఉండగా 637 మినీ కేంద్రాలు ఉన్నాయి. అర్హత కలిగిన మినీ కేంద్రాలను మెయిన్‌లుగా మార్చేందుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయినట్లుగా తెలుస్తోంది. కాగా ఆ శాఖ పరిధిలోని మినీలలో పనిచేసే వారి లోటుపాట్లు, ఇతర అర్హతలతో పాటు వసతులను పరిశీలించి సమగ్ర నివేదికను రాష్ట్ర కార్యాలయానికి అందించాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఆ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు ఓడీచెరువు ప్రాజెక్టు పరిధిలోని నల్లమాడ, అమడగూరు, ఓడిసి పలు గ్రామాలలోని మినీ కేంద్రాలను తనిఖీ చేసినట్లుగా ఆరోపణలు గుప్పుమం టున్నాయి. అక్కడ పనిచేసే వారి వద్ద నుండి భారీగా తాయిలాలతో పాటు ఇతర లాబియింగ్ జరిపినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనకు అనుకూలమైన మినీల నుంచి రూ 2 లక్షలు తనకు అందుబాటులోనూ పలుకుబడి ఉన్న మరికొంత మంది వద్ద రూ 3 లక్షల వరకూ ధరలను నిర్ణయించి ఆ మేరకు ఆ కేంద్రాలను మెయిన్‌లుగా రూపుదిద్దేందుకు పూర్తిస్థాయిలో కసరత్తు చేసినట్లుగా తెలిసింది. ప్రధానంగా చాలా వరకూ మినీలలో పనిచేసే వారు ప్రభుత్వం విధించిన అర్హతలు ఏమాత్రం పొంతన లేని చాలా కేంద్రాలు ఉన్నాయి. అంతే కాక కొంత మంది మినీలు కేంద్రం వైపు కూడా కన్నెత్తి చూడకుండా సంవత్సరాల కొద్ది ఇళ్లలోనే తిష్ట వేసుకుకూర్చుని తమ హవాను కొనసాగించారు. ఇందుకు ప్రధాన కారణం గతంలో ఉన్న ప్రభుత్వంలోని కొంత మంది రాజకీయ పెద్దలు ఎమ్మెల్యేతో పాటు ఎంపీపి, జడ్పిటిసి స్థాయి సహకారంతో గుట్టు చప్పుడు కాకుండా తమ పబ్బం గడుపుకున్నారనడంలో ఎమాత్రం అతియశోక్తి కాదోమో ! ఈ తతంగం తంతు అంతా ప్రసుత్తతం లాబీయింగ్ చేస్తున్న ఆ అధికారి కనుసన్నల్లోనే జరిగినట్లుగా విమర్శలు లేకపోలేదు. ఈ అధికారి ప్రోత్సాహం సహకారంతో మినీలలో పనిచేసే వారంతా ఈ అధికారికి అనుకూలంగా వ్యవహరించడమే కాక ఆ అధికారి ఇంటి చాకిరీ సైతం వెలగబెట్టినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని సదరు అధికారి మినీలను మెయిన్‌లుగా చేయడంతో పాటు తనకు ఎంతో నమ్మకంతోనూ తన సంచిని నింపే వారికి పెద్ద పీట వేసి భారీగా దండుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసినట్లుగా జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వాస్తవానికి సదరు అధికారి ఆది నుంచి వైసిపికి చెందిన పార్టీ పెద్దల సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లుగా తెలుస్తోంది. అప్పటి నుండి నేటి వరకూ వైసిపికి అనుకూలంగా ఉన్న వారికి అందలం ఎక్కించడానికి పూర్తిస్థాయిలో మల్లగుల్లాలు పడుతూ నిమగ్నమైనట్లుగా ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ఇందుకు వైసిపి పార్టీలో ఉన్న నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో తన హల్‌చల్‌ను కొనసాగిస్తున్నట్లుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏదిఏమైనా మినీలను మెయిన్‌లుగా మార్చడానికి భారీ స్థాయిలో లాబీయింగ్‌కు రంగం సిద్ధం చేసినట్లుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ధర్మవరం మెప్మాలో మాయాజలం..!

- నకిలీ సభ్యులతో లోన్లు.. రికవరీ చేస్తున్న బ్యాంకర్లు..!
- కోటి రూపాయల కుంభకోణానికి సంబంధించిన మెప్మా అధికారి..!
- మున్సిపల్ కార్యాలయంలో గుట్టుగా విచారణ జరిపిన మెప్మా పిడి..!!



రహస్యంగా విచారణ జరిపి మున్సిపల్ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న మెప్మా పిడి



తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు బ్యాంకు వద్ద క్యూలో నిల్చున్న గ్రూపు సభ్యులు

**ధర్మవరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త** మెప్మాలో కొందరు సిబ్బంది ఇష్టారాజ్యంగా పని చేస్తున్నారు. పొదుపు సంఘాల సభ్యులకు అందుటులో ఉండి సంఘాల బలోపేతానికి అవసరమైన సమావేశాలు నిర్వహించాల్సిన వీరు రూటుమార్చి అక్రమార్జనే ధ్యేయంగా బ్యాంకులను బురిడీ కొట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గతంలో అధికార అండ దండలతో అక్రమాలకు పాల్పడిన ఐపిఎస్ ఐఎఎస్ అధికారులను సైతం జైల్లో ఊసలు లెక్కపెట్టే విధంగా కూటమి ప్రభుత్వ చర్యలు చేపడుతుంటే.. అవినీతి పరమావధిగా కొందరు మెప్మా సిబ్బంది ఏ మాత్రం భయం లేకుండా అక్రమాలు చేయడమే కాకుండా బ్యాంకులను బురిడి కొట్టించి కోట్ల రూపాయల కుంభకోణాలకు కారణమవుతున్నారు. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో ఓ బ్యాంకులో ఐదు డ్వాక్రా సంఘాల గ్రూపులకు లోన్లు మంజూరు చేసిన బ్యాంకు సిబ్బంది గ్రూపు సభ్యులకు తెలియకుండానే పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసిన విషయాన్ని గ్రూపు సభ్యులు బ్యాంకు సిబ్బందితో తెలపవడంతో కోట్ల రూపాయల కుంభకోణం వెలుగు చూసింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పట్టణంలో లక్షలు గోపాల్ చేసిన విషయం విధితమే. అప్పట్లో వైసీపీ నాయకుల ఒత్తిళ్లతో అధికారులు మొక్కుబడి విచారణ చేసి తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని ఆ కుంభకోణాన్ని వదిలేశారు. కాగా ఈ నకిలీ గ్రూపులలో చాలా మంది క ఈలకంగా వ్యవహరించినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడతో వారి ఇష్టారాజ్యమైంది. దీంతో రుణ దందాను ఇంకా కొనసాగిస్తూనే ఉ న్నారు. పనిలో పనిగా పొదుపు గ్రూపుల నుంచి దర్జాగా మామూళ్ల వసూలు చేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఏర్పాటు చేసిన మెప్మా ఇప్పుడు అవినీతిపరులకు ఆదాయ వనరుగా మారింది. కొందరు సిబ్బంది కుమ్మక్కై అక్రమాలకు తెరతీశారు. పొదుపు మహిళల పేరుతో రూ.లక్షల్లో మిగతా 3 లో...

# సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో హిందూపురం పార్లమెంట్

- 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 3 లక్షల 80 వేలకుపైగా సభ్యత్వ నమోదు
- రాప్తాడు రాష్ట్రంలో 14వస్థానం, పార్లమెంట్ పరిధిలో 3వస్థానం
- ధర్మవరం రాష్ట్రంలో 17వ స్థానం, పార్లమెంట్ పరిధిలో 5వ స్థానం
- వెంకటాపురంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమక్షంలో సంబరాలు
- పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్పకు ఘనంగా సన్మానం



పార్లమెంట్ అధ్యక్షులు అంజినప్పను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదులో హిందూపురం పార్లమెంట్ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. జోన్-5 పరిధిలో 3 లక్షల 80 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయించి రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, ధర్మవరం టిడిపిఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి అంజినప్పకు తినిపించారు. అనంతరం పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అంజినప్పను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజినప్ప మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు పార్లమెంట్ మొదటి సారిగా రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత దగ్గర నుంచి ప్రారంభజంచామని గుర్తించారు. ఇప్పుడు రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో సంబరాలు కూడా రాప్తాడు నియోజకవర్గంలోనే చేసుకుంటున్నామన్నారు. 7 నియోజకవర్గాల పరిధిలో సభ్యత్వ నమోదు చాలా చురుగ్గా సాగిందన్నారు. వెనకబడిన నియోజకవర్గంలో సబ్యత్వ నమోదు పెంచి, అగ్రస్థానాన్ని కొనసాగిస్తామని అంజినప్ప తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాటా ్లడుతూ.. రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రంలో 14వ స్థానం, పార్లమెంట్ పరిధిలో 3వ స్థానంలో ఉందన్నారు. త్వరలోనే అగ్రస్థానానికి చేరుకు ంటామన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 55 వేల మందితో సభ్యత్వ నమోదు చేయించామని, కొన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు తక్కువగా ఉందన్నారు. ఆయా మండలాల్లో నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గం రాష్ట్రంలో 14వ స్థానం, పార్లమెంట్ పరిధిలో 3వ స్థానంలో ఉందన్నారు. ఇదంతా పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి వలనే సాధ్యమైందన్నారు. నాయకులు, కార్యకర్తలతో సమీక్షించి, రాష్ట్రంలో టాప్5లో ఉండేలా చూస్తామని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు.

# రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహణకు ప్రణాళికలు

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌లు

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీసత్యసాయి జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ వివరించారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ నందు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలు/గ్రామ పంచాయితీలలో సమావేశాల ప్రయోజనం, షెడ్యూల్ మరియు వేదిక గురించి వివరించే కరపత్రాలు మరియు పోస్టర్లను పంపిణీ చర్యలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులను నిమగ్నం చేయాలని సూచించారు. సదస్సులు యొక్క ఉద్దేశ్యాన్ని వివరించడానికి విఆర్‌ఓఎస్ విఆర్ఎఎస్‌లతో ప్రాథమిక సమావేశాలను నిర్వహించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి అర్జీని స్వీకరించాలన్నారు. మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం కనుక నిబద్ధతతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్దతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ రెండు అంశాలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే ఒకరోజు ముందే సదరు గ్రామానికి వీఆర్‌ఏ, సర్వేయరు ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను తెలుసుకొని రెవెన్యూ రికార్డులను తీసుకొని వెళ్లి చూపించి, నిర్ణీత దరఖాస్తు ఫారంను అందచేసి వారితో సదరు రికార్డులలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు లేవని వారితో ధ్రువీకరించుకొని సమస్య లేదని రాత మూలకంగా నిర్ధారణతో సంతకం చేయించుకోవాలన్నారు. అలాగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేసి వారి సమస్యను అర్జీ రూపంలో ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలకు తాసిల్దారు ద్వారా రెవిన్యూ సదస్సులకు ఆహ్వానం వెళ్లాలని చెప్పారు. రెవెన్యూ మిగతా 3 లో...

# టీచర్ మదమంచి శైలజపై డిప్యూటీ డీఈవో విచారణ

- కులం పేరుతో తిడుతూ, వేధింపులకు గురి చేస్తుందని తెలిపిన ఆయాలు,వాచ్‌మెన్
- పలు విషయాలను రాత పూర్వకంగా రాసిచ్చిన విద్యార్థినులు

వార్త ప్రభావం



ఆయాలు, వాచ్‌మెన్లను విచారణ చేస్తున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు



ఆడియో రికార్డింగ్‌లపై విచారణ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ బి.ఎన్.శ్రీదేవి

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త** జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్‌గా పనిచేస్తున్న మదమంచి శైజల ప్రవర్తనపై గత రెండు రోజులు వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. ఈ కథనాలకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందించి విచారణ చేసిన నివేదిక అందజేయాలని డీఈవో ఎం.ప్రసాద్ బాబును ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావును విచారణ అధికారిగా నియామిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు మేరకు డిప్యూటీ డీఈవో బుధవారం మధ్యాహ్నం కెఎస్ఆర్ పాఠశాలకు వెళ్లి టీచర్ మదమంచి శైలజ ఏ తరగతి విద్యార్థులకు సోషియల్ బోధిస్తుందో ఆ తరగతి విద్యార్థులు అందరినీ విచారణ చేసి వారితో రాత పూర్వకంగా రాయించుకున్నారు. అలాగే దాదాపు గత పదేళ్లకు పైగా పాఠశాలలో పనిచేస్తున్న వాచ్‌మెన్ నాగరాజు, ఆయాలు లక్ష్మిదేవి, సరోజమ్మల టీచర్ శైలజపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినందుకు విచారించగా....సార్ మేము పదేళ్లకు పైగా ఇక్కడే పనిచేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, ఇప్పటి వరకు తమపై ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. అయితే గత ఆరు నెలలుగా ఆ మేడమ్ (టీచర్ మదమంచి శైలజ) మమ్మల్ని అక్కడ నుంచి తొలగించి మరొకరిని పెట్టుకోవడానికి వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని, అంతే కాకుండా నోటికి వచ్చినట్లు కులంపేరుతో దూషిస్తుందని, ఆ వేధింపులు తాళలేకనే న్యాయం కోసం జిల్లా కలెక్టర్ సార్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశామని విచారణ అధికారికి తెలిపారు. అలాగే టీచర్ మదమంచి శైలజను కూడా విచారించారు. అయితే విచారణలో ఆ టీచర్ తన సొంత పనులు (అటెండెన్స్ వేయడం, పరీక్షల పేపర్లు దిద్దడం, మార్కులు ఎంటర్ చేయడం ) విద్యార్థినులతో చేయిస్తుందని, ఐఎఫ్‌పీ ఫ్యానల్‌లో పాఠాలు పెడుతుందని, ఏమైనా డౌట్లు అడిగితే చెప్పదని విద్యార్థినులు రాత పూర్వకంగా రాయించినట్లు తెలిసింది. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణ అధికారి తెలిపారు.

### ఆడియో రికార్డింగ్‌లపై ఐసీడీఎస్ పీడీ విచారణ :

8వ తరగతి చదువుతూ ఎన్ఎంఎంఎస్‌కు ప్రిపేర్ అవుతున్న కొందరు విద్యార్థినుల ఆడియో రికార్డులు సోషియల్ మీడియాలో వైరల్ కావడం, పత్రికలో కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ఐసీడీఎస్ పీడీ బి.ఎన్.శ్రీదేవిని విచారణకు ఆదేశించారు. ఆడియో రికార్డింగ్‌ల విద్యార్థినులతో పాటు ఇతర విద్యార్థినులను పీడీ, బికెఎస్ ఇన్‌చార్జ్ ఎంఈవో-1, ఐసీడీఎస్ సిబ్బంది విచారణ చేసి రాత పూర్వకంగా రాయించుకున్నారు. అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ టీచర్‌ను కూడా విచారించగా...తాను విద్యార్థినులను సొంత బిడ్డలు మాదిరిగా చూసుకుంటానని, తన సర్వీసులో ఇప్పటి వరకు ఏ ఒక్క ఆరోపణ కూడా రాలేదని, అయితే ఓ మహిళా టీచర్ అనవసరంగా తనపై వ్యక్తిగత కక్షపెంచుకొని తనను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో కొందరు విద్యార్థినులను రెచ్చగొట్టి, ఇలా చేస్తుందని, ఇందులో తన తప్పు లేకపోయినప్పటికీ హెచ్‌ఎంకు వివరణ కూడా రాసిచ్చానని తెలిపారు. అలాగే ఆ టీచర్ ఎలాంటి వారని అందరి టీచర్లు, ఉద్యోగులకు కృశ ్చనర్ ఇచ్చి సమాధానాలు రాయించుకున్నారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని పీడీ తెలిపారు.

### ఆ టీచర్‌పై అందుకే కక్ష? :

ఇటీవల జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో ఆ మహిళా టీచర్ తన వర్గానికి చెందిన ఓ విద్యార్థిని తండ్రిని కమిటీ ఛైర్మెన్‌గా ఎన్నుకోవాలని ప్లాన్ వేశారు. అయితే ఆ ఎన్నికల్లో ముస్లిం మహిళా ఛైర్మెన్‌గా ఎన్నిక మిగతా 4 లో...

# ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోండి -జిల్లా ఎస్‌పి వి.రత్న





ఆయుధం గురిపట్టి ఫైరింగ్ చేస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న , సిబ్బంది ఫైరింగ్ నైపుణ్యాన్ని పరీక్షిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి, డిసెంబర్ 04, ప్రభాతవార్త** పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. బుధవారం బుక్కపట్నం మండలంలోని చంద్రాయనపల్లి సమీపంలోని గుట్ట ప్రాంతంలో ఉన్న ఫైరింగ్ రేంజ్ మైదానంలో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఎస్‌పి పాల్గొని, ఆయుధ నైపుణ్యాలను పరీక్షించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి చంద్రాయినుపల్లి సమీపంలోని గుట్ట సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బందికి తోపాటు ఫైరింగ్ శిక్షణ నిర్వహించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమనీ అత్యవసర సమయాలలో ప్రజల మాన ధన, ప్రాణరక్షణకై ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఫైరింగ్‌లో పాల్గొన ్న ఎస్పీ ఎంతో ప్రతిభ కనబరిచారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, జిల్లా విభాగం ఆర్మ్‌డ్ రిజర్వుడ్ పోలీస్ అధికారుల సమక్షంలో ఐదు రోజులపాటు ఈ ఫైరింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజైన బుధవారం ఫైరింగ్ కార్యక్రమంలో డీఎస్పీలు, సిఐలు ,ఎస్ఐలు ,మరియు సిబ్బంది ఫైరింగ్ సాధన చేశారు.

ఈ ఫైరింగ్ రేంజ్ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు, డిఎస్‌పిలు , విజయ్‌కుమార్, కేవీ మహేష్, వెంకటేశ్వర్లు, శివన్నారాయణ స్వామి, శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎఆర్ ఆర్‌ఐలు మహేష్ ,వలి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ , జిల్లాలోని సిఐలు ఏ ఆర్, ఆర్‌ఎస్‌ఐలు, ఎస్ఐలు , పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల అన్నదానానికి విరాళం

హిందూపురం టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



నవీన్‌ను సన్మానిస్తున్న అన్నదాన కమిటీ సభ్యులు

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి హిందూపురం పేట వెంకట రమణ స్వామి ఆలయ చైర్మన్ భగీరథ నవీన్ బుధవారం 15 వేల రూపాయలను విరాళంగా అన్నదాన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు దాత నవీన్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆలయంలో జరిగిన పూజల్లో నవీన్ పాల్గొని అయ్యప్ప మాలధారణ భక్తులకు భిక్ష వడ్డించారు.

## హిందూ సంఘాల ర్యాలీ

హిందూపురం టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను, ఇస్కాన్ గురువు చిన్మయి కృష్ణదాస్ అరెస్టునునిరసిస్తూ బుధవారం హిందూపురం పట్టణంలో చిన్న మార్కెట్ కూడలి నుండి అంబేద్కర్ కూడలి వరకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఆపాలని అదేవిధంగా అక్రమంగా అరెస్టు చేసిన ఇస్కాన్ గురువు ప్రభుదాస్ చిన్మయిను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ ర్యాలీలో హిందూ సంఘాల నాయకులు హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీనియర్ గాయకులకు సన్మానం

హిందూపురం టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



గాయకులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రముఖ గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 102 వ జయంతి సందర్భంగా బుధవారం హిందూపురం పట్టణంలోని ఇందిరా పార్కులోని ఘంటసాల కళామందిర్ లో లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీనియర్ గాయకులు ప్రసాద్ రావు, నరసింహులకు సన్మానం చేశారు ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఘంటసాల కంఠం నుంచి జాలువారిన సుమధుర గీతాలు నేటికీ చెక్కుచెదరకుండా ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, గాయకులు తదితరులు పాల్గొన్నారు

## శనగపప్పు ఐపి గురించి విచారణ చేపట్టిన పోలీసులు

కనేకల్లు డిసెంబర్ 4 ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాల క్రితం కనేకల్ మండల వ్యాప్తంగా శనిగ వ్యాపారస్తులు రైతుల వద్ద శనిగపప్పును కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఐపీ పెట్టిన కేసును ఎట్టికెలకు పోలీసులు బుధవారం విచారం చేపట్టారు. సందర్భంగా రాయదుర్గం సిఐ వెంకటరమణ కనేకల్ పోలీస్ స్టేషన్లో ఫైళ్లను తెప్పించుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ కనేకల్ మండల వ్యాప్తంగా శనగపప్పు పండించే రైతులు అధికంగా ఉన్నారని అన్నారు గతంలో మాల్యం కనకరాజు తదితర గ్రామాల్లో సెనగపప్పు వ్యాపారస్తులు రైతుల వద్ద నుండి అప్పుగా కొనుగోలు చేసి కోట్ల రూపాయలు దండుకొని ఐపి పెట్టి రైతులును నట్టేట ముంచారన్నారు. ఈ విచారణ పెండింగ్లో ఉన్నందున ఇప్పుడు విచారణ చేపట్టి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు

## రీ సర్వే రాళ్ళమీద జగన్‌పేరు తొలగింపు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 4 ప్రభాతవార్త



రీసర్వే రాళ్లపై జగన్ పేరును తొలగి స్తున్న దృశ్యం

మండల పరిధిలోని చేలిమేపల్లి గ్రామము నందు గత ప్రభుత్వం రీ సర్వే రాళ్ల మీద జగన్ పేరును ముద్రించారు. ప్రభుత్వమారిన దృష్ట్యా ప్రస్తు త ప్రభుత్వ సదరు రాళ్ల పై జగన్ పేరును తొలగి ంచాలని ఆదేశించటంతో సచివాలయం సర్వేయర్ మల్లికార్జున ఆధ్వర్యంలో రీ సర్వే రాళ్లపై పేరును తొలగించారు.

## పోలీసు స్టేషన్‌కు చంద్రబాబునాయుడు. పవణ్‌కళ్యాణ్ చిత్రపటాలను అందచేసిన వనిత మల్లికార్జున

బ్రహ్మసముద్రం డిసెంబర్ 4 ప్రభాతవార్త



పటాలను యస్ఐకి అందచేస్తున్న తెలుగుదేశంపార్టీ నాయకులు

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ యస్ ఐ నరేంద్ర కుమార్ కు ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు. మరియు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి చిత్ర పటాలనునంతే కొండపు రంసర్పంచ్ వనితా మల్లి కార్జు నఅంద చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి వన్నూర్ స్వామి.క్లస్టర్ ఇంచార్జీ అంకె ఓబులేసు.టిడిపి నాయకుడు మల్లికార్జు న గౌడ్ పాల్గొన్నారు.

## చింత ఫలసాయం వేలం

అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్‌జి హళ్లి పంచాయితీ చింతచెట్ల ఫలసాయాన్ని వేలం వేయగా అకీం సాబ్ 72 వేలకు వేలాదన్ని దక్కించుకున్నట్లు కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. అదే విధంగా ఇనగలూరు పంచాయితీ చింతచెట్లను వేలం వేయగా 50వేలకు వేలం దక్కించుకున్నట్లు కార్యదర్శి తెలిపారు. వేలం పాటరోజు పాటపాడిన దానిలో 50 శాతం నగదును చెల్లించినట్లు తెలిపారు.

**5న ఇరిగేపల్లి పంచాయితీ వేలం..** 5వ తేది ఇరిగేపల్లి పంచాయితీ చింత తోపును వేలం వేయనున్నట్లు కార్యదర్శి రంగనాథ్ తెలపిఆరు. వేలం పాటలో పాల్గొనేవారు 3వేలు దరావత్తు చెల్లించాలన్నారు.

## తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే విధులను అప్పగించాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



బి. మల్లికార్జున

మండల వ్యాప్తంగా 19 పంచాయితీలలో 19మంది కార్మికులు ఫీల్డ్‌అసిస్టెంట్లుగా విధులను నిర్వర్తిస్తూ వచ్చారు. అయితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా పంచాయతీలోని అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్షసాధింపులో భాగంగా అనేకమంది ఫీల్డ్‌అసిస్టెంట్లను అక్రమంగా తొలగించడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చిన్నపాటి ఉద్యోగం చేసే కార్మికులను అక్రమంగా తొలగించబోమని చెప్పినటువంటి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రకంగా కార్మికులను రాజకీయ కక్ష సాధింపులతో అక్రమంగా తొలగించడం సరైనది కాదని, అక్రమంగా తొలగింపబడ్డ 7మంది ఫీల్డ్ అసిస్టెంట్లు తమను విధుల్లోకి తీసుకోవాలంటూ కోర్టు కు కూడా వెళ్లడం జరిగిందని, కోర్టుకూడా వీరికి అనుకూలంగా స్పందించి తక్షణమే తొలగింపబడ్డ అనేకమంది ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకొని, వీరికి విధులను అప్పగించాలని సదరు మండల అధికారులకు ఆదేశించినప్పటికీ, అధికారులు మాత్రం కోర్టుతీర్పునుసైతం దిక్కారం చేస్తూ వీరికి విధులు అప్ప చెప్పకుండా వీరిస్థానంలో వేరేవ్యక్తులతో పనులుచేయించడం ఎంతమేరకు సమంజసమని అధికారులను సీఐటీయూ ప్రశ్నిస్తున్నది. కావున ఇప్పటికైనా రాయదుర్గం మండల ప్రజా పరిషత్ అధికారులు స్పందించి, కోర్టు తీర్పును గౌరవిస్తూ తొలగింపబడ్డ ఈ ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే విధులను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

## సుంకులమ్మ జాతరకు హాజరైన టిడిపి నాయకుడు ధర్మతేజ

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త,



టిడిపి నాయకుడు ధర్మతేజని పూలమాలతో సత్కరిస్తున్న శిబావి గ్రామస్తులు

మండలంలోని సిబావి గ్రామంలో సుంకులమ్మ జాతరకు టిడిపి నాయకుడు ధర్మ తేజ హాజరయ్యారు గ్రామస్తులు ఆహ్వానం మేరకు వెళ్లిన ఆయనకు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, రామ్మోహన్ వాటర్ షెడ్ వైస్ చైర్మన్ లింగమయ్య ఎంపీటీసీ ఓబయ్య చంద్ర నాయుడు కురుబ శ్రీరాములు రమేష్ పోస్ట్ నరసింహులు వన్నూరు స్వామి గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతర బందోబస్తు ఏర్పాటుచేయండి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 4 ప్రభాతవార్త



బందోబస్తు కోసం వినతి పత్రం అందజేస్తున్న టి డి పి నాయకులు

మండల పరిధిలోని సూగేపల్లి గ్రామం నందు ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే శ్రీ చన్నమల్లప్ప స్వామి జాతర మహోత్సవంలో శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలనిబ్రహ్మ సముద్రం యస్ ఐ నరేంద్ర కుమార్ గారికి చనమలప్ప స్వామి మఠం నకుచెందిన మల్లికార్జున గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ వనిత మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేష్, మాజీ ఎంపీపీ వన్నూరు స్వామి పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన తలారి రంగయ్య

కంబదూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న తలారి రంగయ్య

మండలంలోని ములకనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గంగాధర అనే వైసీపీ కార్యకర్త మంగళశారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కళ్యాణ దుర్గం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎంపి తలారిరంగయ్య, వైసీపీ నాయకులతో కలిసి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని వేళలా పార్టీకి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

## ఉరివేసుకుని పంచాయితీ కార్యదర్శి ఆత్మహత్య

కంబదూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర (ఫైల్‌ఫోటో)

కంబదూరులో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్ర (44) ఆత్మహత్యకు పాల్పడ్డారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని సచివాలయం-1లో రికార్డు గదిలో ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానిక ప్రజలు బుధవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. విధుల నిర్వహణలో పలు ఒత్తిళ్ల కారణంగా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన రాయదుర్గంకు తీసుకెళ్లారు. అయితే ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఆయన మృతి పట్ల మండల పరిషత్ అధికారులు దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

## కుల వివక్షత నిర్మూలనకు చర్యలు తీసుకోండి

కంబదూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు మండల కూరాకులపల్లి గ్రామంలో కుల వివక్షతో హరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని బుధవారం ఎస్సీ,ఎస్టీ జేఏసీ మండల ఉపాధ్యక్షులుగోపాల్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. కుల వివక్షతను నిర్మూలించేందుకు ఆ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు, చెలిమప్ప, దొనస్వామి, గోపాల్, నరసింహులు, అభి, నాగేంద్ర, గంగన్న పాల్గొన్నారు.

## కే.టీ.ఎస్ లో భారత నావికాదళ దినోత్సవం

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్సిసి ఆధ్వర్యంలో భారత నావికాదళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి ప్రసంగిస్తూ దేశ రక్షణ దళాల్లో నావికాదళం కీలకమైనదని, సముద్రమార్గంలో రక్షణ కవచంగా ఎల్లవేళలా కాపాడుతూ ఉంటుందని, వారి దేశ సేవ కొనియాడదగినదని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ నావికాదళ ఉద్యోగి ప్రకాష్ మాట్లాడుతూ మన దేశానికి పాకిస్తాన్‌కు 1971సంవత్సరంలో యుద్ధం జరిగినప్పుడు ముంబై నావికాదళంలో పనిచేస్తూ ఉండేవాడినన్నారు. నావికాదళంలో చేరడానికి ఎన్సిసి క్యాడేట్లు ప్రయత్నం చేయాలని, అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. సీటిఓ జక్కల కిరణ్ మాట్లాడుతూ కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనేక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మీ కిదే సరైన సమయమని సమయాన్ని వృధా చేసుకోకుండా అన్ని సహపాఠ్య కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే.లక్ష్మీనారాయణ, పరిషా ఫిర్దోస్, సివి ప్రసాద్, దేవదాసు, బాబు, విజయకుమార్, ప్రశాంత్, గోవర్ధన్, పాండు, వినోద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.నారాయణ, దొడ్డనాగప్ప, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

## అతిస్పీడ్‌గా ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు. సీఐ యువరాజ్

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 04 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న సీఐ యువరాజ్

కళ్యాణదుర్గం పట్టణంలో పరిమితికి మించిన ప్యాసింజర్లు వేసుకోవడం, అతిస్పీడ్‌గా ఆటోలు నడపడం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ యువరాజ్ డ్రైవర్లను హెచ్చరించారు. బుధవారం సర్కిల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టానుసారంగా డ్రైవర్లు పట్టణంలో ఆటోలను నడుపుతూ ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. మద్యం తాగి ఆటోలను నడపకూడదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆటోల రికార్డులను పరిశీలించారు.

## నిర్మాణంలో ఉన్న షెడ్డు కూలి ఇద్దరు రైతులు మృతి

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



కూలిన షెడ్డు పైకప్పు

మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ తిమ్మారెడ్డిపల్లికి వెళ్లే రహదారి సమీపంలో నిర్మాణంలో వున్న షెడ్డు పైకప్పు కూలి ఇద్దరు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వ్యవసాయ పనుల నిమిత్తం రైతు శివారెడ్డి పండించిన పంట నిల్వ చేసుకునేందుకు పాడి పశువుల పెంపకం, పనిముట్లు భద్రం చేసుకునేందుకు షెడ్డు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో షెడ్డు నిర్మాణం పనులకు కూలిగా వచ్చిన లక్ష్మినారాయణరెడ్డి, రైతు శివారెడ్డిలు షెడ్డులోపల నిర్మాణ పనుల్లో వుండగా షెడ్డు పైకప్పు ప్రమాదవశాత్తు కూలడంతో సంఘటనా స్థలంలో కూలిగా వచ్చిన లక్ష్మినారాయణరెడ్డి (54) మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన రైతు శివారెడ్డి (59)ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతులు శెట్టిపల్లివాసులు, మృతులకు కుమార్తె, కుమారులు వున్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతు శివారెడ్డి, వ్యవసాయ కూలిగా పనిచేసుకుంటూ జీవిస్తున్న లక్ష్మినారాయణరెడ్డిలు మృతి చెందడం పట్ల పంచాయతీ వాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబసభ్యుల రోదనలు అక్కడి వారిని కంటతడి పెట్టించాయి. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఆర్థికంగా సాయం అందించి ఆదుకోవాలని ప్రజలతో పాటు రైతు సంఘాల వారు కోరుతున్నారు.



మృతి చెందిన రైతులు

## హిందూపురంలో ఇల్లు దోపిడి

200 గ్రాముల బంగారం, రూ. 50 వేలు చోరీ

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త



బీరువాను పగలగొట్టిన దొంగలు



బాధితురాలు పద్మావతమ్మ

పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న మార్కెట్ సర్కిల్ వద్ద మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఇంటిలో భారీ దొంగతనం జరిగింది. బాధితురాలు పద్మావతి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తుంకూర్ లో తన తండ్రి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 1న ఇక్కడ ఇంటికి తాళం వేసి వెళ్లానని చెప్పారు. అయితే బుధవారం ఉదయం హిందూపురం నుంచి పరిసరాల్లోని వారు తనకు ఫోన్ ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే తాను ఇక్కడికి బయలుదేరి వచ్చి పరిశీలించగా ఇంటి తాళం పగలగొట్టి రెండు బీరువాలు తెరిచారని చెప్పారు. 50,000 నగదు, నాలుగు నెక్లెస్లు, ఒక బ్రాస్లెట్, ఇతర చిన్న చిన్న ఆభరణాలు కలిపి మొత్తం 200 గ్రాముల బంగారం చోరీకి కన్నీరు పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం యువ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర హుటాహుటిన అక్కడికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. పోలీసులకు సమాచారం అందివ్వగా క్లూస్ టీం రంగంలో దిగి ఫింగర్ ప్రింట్ లను సేకరించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆ స్థలం మాదే..

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని బెంగళూరు రోడ్‌లో వాల్మీకిసర్కిల్‌వద్ద ఉన్న స్థలం యజమానులు తామేఅని ఇందాద్, హిదాయతుల్లా ఒక ప్రకటనలో వెల్లడించారు. 1991లో శేషగిరిరావు అనే వ్యక్తి నుంచి తమ తండ్రి కొనుగోలు చేసి 2016లో తమకు గిఫ్టుగా ఇచ్చారని వివరించారు. ఈ స్థలం పై మున్సిపల్ అధికారులు వేసిన పిటీషన్ ను కోర్టు డిస్మిస్ చేసిందని చెప్పారు.

## లేపాక్షి దేవాలయం అభివృద్ధికి అనేక మార్పులు తీసుకొస్తాం

- ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేస్తా
- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీదుర్గ పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి తన వంతు అనేక మార్పులు తీసుకొస్తానని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీర్వాద బలంతో ప్రతి శుక్రవారం పసుపు, కుంకుమ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో లేపాక్షి ఆలయం ఆవరణలో శుక్ర, శని, ఆదివారాల్లో తీర్థప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయంలో వీరభద్రస్వామి, దుర్గాదేవి అలంకరణలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. సాంప్రదాయ సిద్ధమైన గోమూత్రంతో వారానికి ఒకరోజు గర్భగుడిని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. స్థానిక కళాకారులచే భరతనాట్యం, కూచిపూడి, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా వున్నామన్నారు. కొన్ని రోజుల్లోనే దుర్గాదేవి, వీరభద్రస్వాములకు నిర్వహించే అభిషేకార్చనలు మైకుల ద్వారా లేపాక్షి వాసులకు వినిపించడం జరుగుతుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు నామకరణం చేసిన రోజున వారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అన్నదానం మహాదానం పేరుతో అన్నదానానికి సహకరించే దాతల పేర్ల మీద ఆ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు వారిని సత్కరించడం జరుగుతుందన్నారు. సాయంత్రం సమయంలో కూడా మంగళ వాయిద్యాలతో కలిగిన నూతన ఒరవడికి రూపకల్పన చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## ఈ నెల 6 నుండి రెవెన్యూ సదస్సులు

లేపాక్షి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలో ఈ నెల 6వతేదీ నుండి జనవరి 3వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహాశీల్దార్ సౌజన్యలక్ష్మి బుధవారం తెలిపారు. 6న మైదుగోళం, 10న సిరివరం, 12న లేపాక్షి, 17న కంచిసముద్రం, 19న కోడిపల్లి, 20న చోళసముద్రం, 23న కల్లూరు. 27న పులమతి, 31న మానేపల్లి, జనవరి 3న కొండూరులో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో రైతులు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహాశీల్దార్ కోరారు.

## ఇళ్ళ స్థలాల ఆక్రమణల తొలగింపు

### - పూర్తి స్థాయి ప్రక్షాళన జరిగేనా...?





మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌డిఓ సువర్ణ , ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది దృశ్యం

కొత్తచెరువు, డిసెంబర్ 03, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో సర్వే నెంబర్ 384 నందు గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలు ఆక్రమణకు గురికావడంతో రెవెన్యూ అధికారులు వాటి తొలగింపునకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఆర్‌డిఓ సువర్ణ, తహశీల్దార్ నీలకంఠారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నటరాజ్, సిఐ ఇందిర, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలసి ఆక్రమణలను తొలగించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుండడంతో పలువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గతంలోనే వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ దౌర్జన్యంగా నిర్మాణాలు చేపడుతుండడంతో వాటిని లేఔట్‌లో పరిశీలించి తొలగిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. గత ప్రభుత్వం పట్టాల పంపిణీ అనంతరం కూడా మిగిలి ఉన్న 22 ప్లాట్లను అర్హతలు లేకున్నా అప్పటి ఓ ప్రజా ప్రతనిధి ఒత్తిడిమేరకు ఫేక్‌పట్టాలను మంజూరు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆక్రమణల తొలగింపు సమయంలో పలువురు వైసిపి నాయకులు జెసిబిలను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అధికారులు వారిని రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో అడ్డుకొని ఆక్రమణలను తొలగించారు. కాగా, గత ప్రభుత్వంలో 384 లేఔట్ నందు పెద్ద ఎత్తున బడాబాబులు అక్రమాలకు పాల్పడినట్లు తెలిసినప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం కొంత మందినే లక్ష్యంగా చేసుకొని తొలగింపు చర్యలు తీసుకుంటున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. నిరుపేదలకు ఎక్కువ శాతం పెనుకొండ రహదారిలో సుదూర ప్రాంతంలో పట్టాలు ఇచ్చి, బడాబాబులు కుమ్మక్కై ఒక్కొక్కరు తమ కుటుంబ సభ్యుల పేర్లతో తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు నుండి నాలుగేసి పట్టాలు చేసుకున్నారన్నది బహిరంగ రహస్యమే. అయితే గత పాలకుల ఒత్తిడో లేక అప్పటి రెవెన్యూ అధికారుల లాలూచీ పడ్డారో తెలియదు కాని పేదలకు మాత్రం అన్యాయంగా నివాస యోగ్యంకాని భూమిని కట్టబెట్టి ధరవ్మరం రహదారిలోని సర్వే నెంబర్ 384లో విలువైన భూమిని కొంత మంది బడాబాబులకు కొమ్ముకాయడం పట్ల పెద్ద ఎత్తున నిరసనలు సైతం వ్యక్తమయ్యాయి. స్థలాలు పొందిన బడాబాబులు ఎక్కువ శాతం నాలుగు నుండి 6 లక్షల రూపాయలకు పైగా స్థలాలను అమ్ముకున్నట్లు తెలుస్తున్నది. దీనిపై అప్పట్లో వార్తకథనాలు ప్రచురితమైనప్పటికీ అప్పటి రెవెన్యూ అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోయింది. ఇప్పటికైనా దీనిపై పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి అక్రమాలు తొలగించే చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టేనా? అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# వేములపాడులో ఉద్రిక్త పరిస్థితులు
## - బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



గాయపడిన వారిని పరామర్శిస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో
యాడికి మండలంలోని వేములపాడు గ్రామం ప్రశాంతతకు తాజాగా జరిగిన సంఘటనతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీస్ అధికారులు సమయస్ఫూర్తితో తగిన చర్యలు తీసుకోకపోతే ఆ గ్రామంలో తీసుకోకపోతే రెండు వర్గాల మధ్య గొడవలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. మండల పరిధి వేలం పాటు గ్రామంలో సోమవారం ఓ వర్గం వారు చేసిన దాడిలో పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి గాయపడిన దుర్ఘటనలో మంగళ వారం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, శ్రీరాములు జిల్లా కేంద్రమైన అనంత పురం ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామ ర్శించి అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా పోలీసులను కోరారు. ప్రశాంత వాతావరణం ఉన్న గ్రామంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఆ గ్రామంలో రామచంద్రారెడ్డి వారి అనుచరులు దాడి చేయడం అమానుషం అన్నారు. పెద్ద పుల్లారెడ్డికి బలమైన గాయాలు తగిలాయి అని, చిన్న పుల్లారెడ్డి తలపైన కర్రలతో దాడి చేశారని, ఈ సంఘటన అమానుషమన్నారు. వేములపాడు గ్రామంలో రోడ్డు విస్తరణ పంచాయితీ అధికారుల ద్వారా జరగాలని, అవసరమైతే రెవెన్యూ వారు జోక్యం చేసుకొని పోలీసు వారి సహకారంతో సామరస్యపూర్వకంగా పరిష్కా రం చేయడానికి పూనుకోవాలన్నారు. అయితే సంబంధం లేని రామచంద్రా రెడ్డి వారి అనుచరులు ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈ సంఘటనపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పే విధంగా ప్రయత్నం చేయాలని, దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, సిపిఐ జిల్లా డిమాండ్ చేస్తోంది అని జాఫర్ వెల్లడించారు.

## పరిశుభ్రతను పాటించడం ద్వారానే ఆరోగ్యాన్నిపొందవచ్చు - ఎంపిడిఓ తేజోష్ణ



మరుగుదొడ్ల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, డిసెంబర్ 4 ప్రభాతవార్త
పరిశుభ్రతను పాటించడం ద్వారానే ఆరోగ్యాన్నిపొందవచ్చని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులకు పరిశ ుభ్రతపై అవగాహన కల్పిం చా రు. ఈ సందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రథను పాటిస్తూనే మరుగుదొడ్లను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. బహిరంగ మల మూత్ర విసర్జన అనేక అనర్థాల కు దారితీస్తుందన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన ప్రదేశాల్లో సంచరి స్తున్న ఈగలు మనం భుజించే ఆహార పదార్థాలపై వాలటం కారణంగా రోగా లు సంభవించి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలియజేశారు. అందువల్ల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కృష్ణకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈ తిరుపాల్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి షామీర్, రాధ, మహిళ మండలి సిఓ లలిత, నాగేష్, ఉదయ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశచికిత్సా శిబిరం ఏర్పాటు



పశువైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

నార్పల, డిసెంబర్ 4 ప్రభాతవార్త
పెయ్యిదూడలు మాత్రమే ఇవ్వగలిగే లింగనిర్ధారిత వీర్య వినియోగం కొరకు ఉచిత గర్భకోశచికిత్సా శిబిరం ఏర్పాటు పశువుల డాక్టర్ గోవింద రాజులు తెలిపారు. నార్పల మండలం గొల్లపల్లి గ్రామంలో ఉచిత గర్భ కోశ వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా పశువుల డాక్టర్ గోవింద రాజులు మాట్లాడుతూ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు కృషి విజ్ఞాన కేంద్రం వారి ఉచిత మందుల సరఫరా చేసామన్నారు. 90 శాతం కచ్చిత త్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్యనిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించు టకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేసామన్నారు. మొత్తంగా పేయిదూడ లను పొందే ఈ లింగనిర్ధారిత వీర్యం సూదులను ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అందులో విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావల సిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పు డు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20 శాతం అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమని డి.ఎల్.డి .ఏ., అనంతపురం జిల్లా కార్యనిర్వ హణాధికారి డాక్టర్ టి.వి.సుధాకర్ తెలిపారు. కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వ హణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుం దన్నారు. కార్యక్రమంలో డాక్టర్ టి వి .సుధాకర్, జిల్లా పశుగణాభి.వృద్ధి సంస్థ, అన ంతపురం వారు, డాక్టర్ కె. గోవింద రాజు, పశువైద్యులు కె.మాధవి కె వి కె రెడ్డిపల్లి పశువైద్యాధికారి అంకిత, ప్రవల్లిక, సంధ్య, గంగాధర్, ఓంకు మార్, నరసప్ప , రాజా రెడ్డి తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు..

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు
### - ఈ నెల 6 నుంచి వచ్చే నెల 8 వరకు రెవెన్యూ సదస్సులు
### - డిప్యూటీ తహశీల్దార్ దేవేంద్ర నాయక్



మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దారు

నంబులపూలకుంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త
మండల వ్యాప్తంగా ఈ నెల 6వ తేది నుంచి వచ్చే నెల 8వ తేది వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని డిప్యూటీ తహశీల్దార్ దేవేంద్ర నాయక్ ఓ ప్రకటనలో తెలియజేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ.. మండల పరి ధిలో ఉన్న రైతులు తమకు ఎలాంటి భూ సమస్యలు, సర్వే హద్దులకు సంబ ంధించి సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో అర్జీలు సమర్పించాలని అర్జిదారులు అర్జీకి ఆధార్‌కార్డు, సెల్ నెంబర్ తప్పనిసరిగా జత పరచాలన్నారు.

## ఆకుతోటపల్లి,ఇటుకలపల్లిలో పోలం పిలుస్తోంది నిర్వహణ.
### ప్రతి రైతు 15 తేదిలోపు పంటలకు ప్రీమియం చెల్లించాలి.ఏఓ శశికళ.



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్,డిసెంబర్04ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలంలో పంటలు సాగుచేసుకున్న ప్రతి రైతు రబి క్రాప్ కోసం ఈ నెల 15వ తేదీలోపు పంటలకు తప్ప కుండా ప్రీమియం చెల్లించాలని ఏఓ శశికళ రైతులకు తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి, ఇటుకల పల్లి పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం అధికారులు నిర్వహిం చారు. ఏఓ శశికళ రైతులకు వేరుశెనగ,కంది పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహాలు,సూచనలు చేసి రైతుల సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం రైతులు ట్రాక్టర్లు,వాటి పని ముట్లు కావాలని అధికారులను కోరాగా తప్పకు ండా ప్రభుత్వం అంది ంచిన వెంటనే వాటిని రైతులకు అందజేస్తామన్నారు. వారు రైతులు వేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళికృష్ణ, విహెచ్ ఏలు, పావని,హేమ,రైతులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం
### - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త
8 వసంతాలు పూర్తి చేసుకొని 9వ వసంతంలోకి అడుగుపెడుతున్న సం దర్భాన పురస్కరించుకొని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ పక్షాన, అసోషియేషన్ వ్యవస్థాపక సభ్యులకు, నాయకులకు ఉపాధ్యాయులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ ప్రకటించింది. 2016 డిసెంబర్ 4వ తేది అనంతపురం జిల్లాలో జిల్లా పరిషత్ హాల్‌లో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రారంభించబడిన ఎన్‌టిఎ అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాజీలేనిపోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నదని వ్యవస్థాపక సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, భూక్యా జయరాం నాయక్, కాశీ రవీంద్రబా బులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోఎన్‌టిఏ వ్యవస్థాపక సభ్యులైన వేణు, వెంకటరాముడు నాయక్, వేణుగోపాల్, రాజునాయక్, శరత్‌పోమర్, గురుమూర్తి, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులు ఆపాలి
### - హిందూ సంఘాల నేతల కాగడాల ర్యాలీ



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం సిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హిందూ సంఘాల నేతలు హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నగరంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విముక్తి పొందేందుకు వేలాది మంది భారత సైనికులు ప్రాణ త్యాగాలు చేశార న్నారు. అలాంటి చరిత్రను మర్చిపోయి నేడు హిందువులపైన దాడులు చేయ డం నీచమైన చర్య అని విమర్శించారు. హిందువులు ఎప్పుడు రియో జన సుఖినోభవంతు అంటూ అందరి మేలును కోలుకుంటారని, అలాంటి హిందు వులపై దాడులు అప్రజాస్వామికమన్నారు. బంగ్లాదేశ్‌లోని ఆరు జిల్లాల్లో ప్రత్యేక దేశంగా ప్రకటించాలని బంగ్లాదేశ్‌పై సైనిక చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఒత్తిడి తీసుకొచ్చి స్వామి చిన్మయ మిషన్ కృష్ణ స్వామిని విడుదల చేయించాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ తనవైఖరిని మార్చుకోకుంటే భారీమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నేతలు విశ్వేశ్వర్‌రెడ్డి, సం దిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవిరెడ్డి, హిమాకర్, విజయ్, రమణబాబు, తా లంకి రత్నమయ్య, జగదీష్, చంద్రమౌళి, విశ్వనాథ్, లలిత్‌కుమార్‌తో పాటు పెద్ద ఎత్తున హిందూ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## మారిశెట్టిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



పొలం పిలుస్తుంది కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి ఏఓ భారతి.

నల్లచెరువు, డిసెంబర్ 04 ప్రభాతవార్త:
నల్లచెరువు మండల పరిధిలోని మారిశెట్టిపల్లి, చెరువాండ్లపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఏఓ భారతి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఏఓ భారతి మాట్లాడుతూ రైతులు వేసిన వేరుశెనగ రైతులు పంట పూత దశలో తప్పక జి ప్సం ఎకరాకు 4బస్తాలు అనగా 200కిలోలు వేసుకోవాలని తెలి యజేశారు. దీని వలన గింజ నాణ్యత బాగా ఉటుందని, రబీ సీజన్‌లో పంట సాగు చేసిన రైతులందరు తప్పక ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియ జేస్తామని, రైతులు వేరుశెనగకు 480ఎకరాకు, వరి 630ఎకరాకు మరియు టమోటో 1600ఎకరాకు డబ్బు కట్టే పంటలకు ఇన్సూరెన్సు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకు నందు కానీ, సిఎస్సి సెంటర్ నందు నమోదు చేసుకో వాలని డ్రిప్ మరియు హార్టికల్చర్ పథకాలు గురించి రైతులకు తెలియజేశారు.

## ఎస్ఎఫ్ఐ 32వ జిల్లా మహా సభలు జయప్రదం చేయండి





పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త
ఎస్ఎఫ్ఐ 32వ జిల్లా మహాసభలు డిసెంబర్ 17, 18 తేదీల్లో గుత్తి పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహా సభలు నిర్వహించడం జరుగుతుంది. మహాసభ పోస్టర్స్ ను గనేనాయక్ భవనంలో విడు దల చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అధ్యక్షులు ఓతూరు పరమేష్ సిద్దు మాటా ్లడుతూ.. విద్యా రంగ ంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్దం చేసి పోరాటం నిర్వహించాలని ఈ మహాసభ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లోఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భీమేష్, ఉపాధ్యక్షులు సోమ, వీరు పట్టణ నాయకులు సాయి, విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ హాకీ జట్టుకు సనప విద్యార్థి ఎంపిక



యూనివర్శిటీ హాకీ జట్టుకు ఎంపికైన సనప విద్యారి

ఆత్మకూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త
దక్షిణాది రాష్ట్రాల యూనివర్శి టీ హాకీ పోటీలలో పాల్గొనే శ్రీ కృష్ణదేవ రాయల యూనివర్శిటీ హాకీ జట్టుకు సనప గ్రామానికి చెందిన విద్యార్థి ఎం పికైనట్లు సనప హైస్కూల్ పి,డి గట్టు నా గారాజు తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ సనప హైస్కూల్‌లో విద్యను అభ్యశించిన రాము అనే విద్యార్థి ఈ నెల 13వ తేదిన చెన్నైలో జరుగునున్న దక్షిణాది రాష్ట్రాల యూనివర్శిటీ హాకీ పోటీలకు ఎస్కేయూ హాకీ జట్టుకు ఎంపికైనట్లు తెలియజేశారు.రాము ఎంపిక పట్ల గ్రా మ పెద్దలు నాగరాజు,నరసింహులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# సభ్యత్వ నమోదును ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దు
### - అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త
అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదుపై ఎమ్మెల్యే దగ్గుపాటి సీరియస్‌గా ఫోకస్ పెట్టారు. కొన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు తక్కువగా ఉండటంపై ఆయన దృష్టి సారించారు. కార్యకర్తలక, నాయకులకు కొన్ని కీలక సూచనలు చేశారు. సభ్యత్వ నమోదును కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారని ఇది సరైంది కాదన్నారు. ఇందులో మీకున్న ఇబ్బం దులు ఏంటో చెప్పాలని దగ్గుపాటి సూచించారు. మనపై నమ్మకంతో పార్టీ అధినేత చంద్రబాబు, నారాలోకేష్ అర్బన్ నియోజకవర్గాన్ని పైలెట్‌ప్రా జెక్టు గా తీసుకున్నారన్నారు.
ఇలాంటి సమయంలో ఎంతో కష్టపడాల్సి ఉంటు ందన్నారు. కేవలం వంద రూపాయలు సభ్యత్వంతో ఎన్నో ప్రయోజ నాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు వివరించాలన్నారు. సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాలు తెలిస్తే కచ్చితంగా ప్రజలు ముందుకు వస్తార న్నారు. బూత్‌ల వా రిగా నాయకులు వారికిచ్చిన టార్గె ట్‌లను రీచ్ కావా లన్నారు. కొన్ని బూత్‌లలో చాలా తక్కు వగా సభ్యత్వ నమోదు ఉందన్నారు. ఇక నుంచి తానే స్వయంగా బూత్‌ల వారీగా దీనిపై సమీక్ష చేస్తానన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో సభ్యత్వ నమోదు రెట్టింపు స్థాయికి చేరుకోవాలన్నారు. మనందరం కష్టప ్డితేనే అగ్రస్థానంలో ఉంటా మన్నారు. మీకు ఏదైనా ఇబ్బందులు, తప్పు దారి పట్టించే ప్రయ త్నం చేసినా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## పశుగ్రాసం కొరకు దరఖాస్తు చేసుకోండి - డాక్టర్ రత్నకుమార్



పశువైద్యాధికారి రత్నకుమార్

బుక్కరాయసముద్రం, డిశంబర్ 4 ప్రభాతవార్త
రైతులకు వందశాతం రాయితీతో బహువార్షిక పశుగ్రాసం సాగుచేసుకొ నుటకు అవకాశం ఉందని రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల బుక్కరాయసముద్రం వారు తెలియజేశారు. బుదవారం ఆయన మీడియాతో మాట్లడుతూ పశుగ్రాసం సాగుచేసుకొనుటకు ఎన్ఆర్ ఇజిఎస్ పథకం కింద అవకాశం ఉందని, ఈ పథకంలో ఆసక్తి గల రైతులు 10సెంట్ల నుండి 50 సెంట్ల వరకు బహు వార్షిక పశుగ్రాసం పెంచుకొవచ్చు, ఆసక్తి గల రైతులు రైతుసేవాకేంద్రంలోని పనిచేయుచున్న పశు సంవర్ధకశాఖ సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది.అఖిల భారత పశు గణన కార్యక్రమంలో రైతుల సహకారం తప్పని సరి మా సిబ్బ ంది అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగం అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి పశుగణన సర్వే చేపడుతున్నారు. ఈ క్రమంలో పశువులు లేని ఇల్లు కూడ సర్వే చేయవలసి ఉంది,సర్వేలో భాగంగా రైతుల పూర్తి వివరాలతో పాటు ఆధార్ నంబర్, ఇంటినంబర్, ఫోన్‌నంబర్ సేకరించడం తప్పనిసరి చాలామంది రైతులు మాసిబ్బంది ఆధార్‌నంబర్ అడిగినప్పుడు ఇవ్వకుండ సహకరించడంలేదు, భారత ప్రభు త్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు పశు గణన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే పశుగణన కార్యక్రమం.సర్వేలో భాగంగా ఆధార్,ఫోన్‌నంబర్, ఇంటినంబర్ తప్ప నిసరిగ తీసుకోవడం జరుగుతుంది యజ మా నులు సహకరించవలసిందిగా కోరడమైనది.

## నిజమైన సాగు దారుడిని గుర్తించి ఈ పంట నమోదు చెయ్యాలి
### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవా రబీ 202425 కి సంబంధించి నిజమైన సాగుదారుడుని గుర్తించిఈ పంట నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ అధికారులను కోరారు. ఇందుకోసం ఈ పంట అనే అప్లికేషన్ ఇచ్చామని దీనిపై జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి గ్రామస్థాయిలో శిక్షణ నిర్వహించామని తెలియజేశా రు. వ్యవసాయ , అనుబంధ శాఖల సంబంధించి అధికారులకు సమన్వయం చేసుకోని ఈ పంట నమోదులో చేయాల్సినటువంటి అంశాలను అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
ఈ రబీ 2024 25 సంవత్సరంలో ఖరీఫ్ 2024 ఈ పంట నమోదులో ఇచ్చినటువంటి మార్గదర్శకాలను పాటిస్తూ ఈ పంట నమోదు చేయవలసి ఉంటుందని, ఈ పంట నమోదుకు 3.1 వర్షన్ అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని అలాగే పంట నమోదు తో పాటు రైతుల యొక్క బయోమెట్రిక్ ని కూడా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతు ల పొలాలను జియో కోఆర్డినేటర్ ద్వారా మాత్రమే పంటలో నమోదు చేసుకోవడం జరుగుతుందని ఇందులో పంట సాగు చేసిన రైతుల యొక్క వివరాలను తీసుకోని పంట యొక్క విస్తీర్ణం, పంట రకాలను, ప్రభుత్వ ద్వారా రాయితీ ఇచ్చినటువంటి డ్రిప్, స్ప్రింక్లర్ వంటి వివరాలను ఈ పంట ద్వారా నమోదు చేస్తారని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 25 తేది లో పంటల నమోదు రైతు యొక్క ఈ కేవైసీ పూర్తి చేయలని సూచిం చారు. ఈ పంటలో నమోదు అయిన రైతుల వివరాలను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఐదవ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు జాబితాను ప్రదర్శి స్తామని గ్రామ సభలు నిర్వహించి రైతు లకు తెలియజేస్తామ న్నారు.ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 10వ తేదీ లోపల ఏదైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించి ఫిబ్రవరి 15 తర్వాత తుది ముసాయిదా జాబితాను సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ప్రదర్శిస్తామని తెలియజేశారు . ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి రబీ 202425 కి ఈ పంట నమోదు చేయడనికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి ఎంపీపీ దాసరి సునీత



మాట్లడుతున్న ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం డిశంబర్ 4 ప్రభాతవార్త
వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైయిన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.బుదవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంది అందిస్తున్న వైద్యసేవలగురించి అడిగి తెలుసుకున్నారు. ఆసు పత్రిలో మౌళిక వసతులు,ల్యాబ్‌లో నిర్వహిస్తున్న ల్యాబ్ పరీక్షలను పరిశీలించారు.ఆసుపత్రి కమిటీ సభ్యరాలు మనేరికొండమ్మ మండల వైద్యాదికారి స్వాతిలక్ష్మి అభ్యర్థనమేరకు ఎంపీపీ సునీత సూచనల మేరకు 235 లీ,, సామర్థ్యం కలిగిన రూపాయలు 23,000 విలువ కలిగిన ఫ్రిడ్జ్‌ను ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ంకు వితరణ (డొనేషన్) చేశారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ల్యాబ్ రీ ఏజెంట్స్, పాముకాటు,కుక్క కాటుకు చెం దిన వ్యాక్సిన్ నిలువ ఉంచుటకు ఎంతో ఉపయోగ పడుతు ందన్నారు.ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి అభి వృద్ధి కమిటి సభ్యరా లు మనే రికొండ మ్మ,సిహెచ్ఓ మోహన్ రావు, ల్యాబ్ టెక్ని షియన్ శ్రీనివా సులు, ఫార్మసిస్ట్ మహ బూబ్ ,పీహెచ్ఎన్ చెన్నమ్మ, నాగల క్ష్మి, సత్యనారా యణ, సునీత, శైలజ తదితిరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం లో రైతాంగ సమస్యలపై సదస్సు,సావనీర్ ఆవిష్కరణ



కర్ణాటక రైతు రాజ్యం సంఘం నేత మాధవరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

హాజరైన రైతులు

అనంతపురం, డిసెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)
రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రైతాంగ సమస్యలపై రాయదుర్గం ఎన్జీవో హోమ్ లో జిల్లా కార్య దర్శి పి .చంద్రశేఖర్ అధ్యక్షతన సదస్సు జరిగింది. సదస్సు ప్రారం భం లో రై.కూ.సం. ప్రచురించిన సావనీర్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శి కా.సునీత జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సద స్సు ను ప్రారంభిస్తూ పాలకులు వ్యవసాయ రంగానికి అవసరమైన బడ్జెట్లు కేటాయించడ ంలేదని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్వదేశీ రంగం లో రావడం లేదన్నారు. పంటలకు అవుతున్న ఖర్చులు ఎలా పెరుగు తున్నాయో చూపుతో వేరుశనగకు ఒక హెక్టారుకు అవుతున్న ఖర్చును ,రైతుకు మిగులు తున్న ఆదాయాన్ని లెక్కలతో వివరించారు. కర్ణాటక రాజ్య రైతు సంఘ రాజ్యాధ్యక్షులు ఆర్. మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని, చిన్న సన్నకారు రైతులు బ్రతకలేక పోతున్నారని అన్నారు .రైతులు ,కూలీలు పోరా డి వ్యవసాయాన్ని రక్షించుకోవాలన్నారు. కర్ణాటకలో గ్రామీణ బ్యాం కు అక్ర ్మ వడ్డీకి వ్యతిరేకంగా రైతు సంఘం ఎలా పోరాడిందీ వివరించారు .సభలో రైతు కూలీ సంఘం జిల్లా కార్య దర్శి బి .దస్తగిరి, తిగీగ్గ్ అనంతపురం జిల్లా నాయకులు దిలి మూర్తి, అడ్వకేట్ శివశంకరప్ప, వివిధ గ్రామాల రైతుకూలీ సంఘ నాయకులు జయ న్న,రుద్ర, ఓబులేసు,నాగరాజు రాఘవేంద్ర రెడ్డి,ఆయా గ్రామ సమస్యలపై మాట్లాడారు.

## ధర్మవరం మెప్మాలో మాయాజలం..!

**మొదటిపేజీ తరువాయి ...** మెక్కేశారు. లేని పొదుపు సంఘాలను ఉన్నట్లుగా చిత్రీకరించి మాయచేశారు. ఆధార్‌కార్డులను మార్చేశారు. ఆన్‌లైన్‌లో గ్రూపులు కనిపించకుండా మాయచేశారు. తాజాగా ఓ బ్యాంకు మేనేజర్ విషయం గ్రహించి మెప్మా సిబ్బందిని, గ్రూపు సంఘాల లీడర్లను పిలిపించి లోన్లు తిరిగి కట్టాల్సిందిగా కోరారు. లేనిపక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించడంతో విషయం కాస్త బయటకు పొక్కింది. నకిలీగ్రూపు సభ్యులతో దాదాపు కోటి రూపాయలకుపైగా లోన్లు డ్రా చేసిన అజ్ఞాత వ్యక్తులు వారి పేర్లు బయటికి రాకుండా తీసుకున్న రుణం డబ్బులను తిరిగి వెంటనే బ్యాంకుల్లో జమ చేయాలని తమ నకిలీ గ్రూపు సభ్యులను అప్రమత్తం చేశారు. దీంతో విషయం యటకు పొక్కితే మెప్మా సీఓలకు కూడా సంబంధం లేకుండా సంతకాలు చేసి తాను చేసిన మాయజాలం బయట పడుతుందని మెప్మా అధికారి స్వయంగా బ్యాంకుకు వెళ్లి తాము సంతకాలు చేసి మంజూరు చేయించిన రుణాల గురించి బయటకు ఎవరికి చెప్పవద్దని బ్యాంకు మేనేజర్‌ని, సిబ్బందిని వేడుకోవడం పలువురిని ఆశ్చర్యం కలిగించింది.

**రహస్యంగా విచారణ చేసిన మెప్మా పిడి..** ధర్మవరం మున్సిపాలిటీలో మెప్మా అధికారి, సిబ్బంది సహకారంతో నకిలీ గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలపై సమాచారం తెలుసుకున్న మెప్మా పిడి బుధవారం మధ్యాహ్నం హుటాహుటిన ధర్మవరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని రహస్యంగా విచారణ నిర్వహించారు. విషయం బయటకు ఎవరికి తెలియకుండా గోప్యం గా ఉంచాలని మెప్మా సీఈఓలకు సైతం ఆదేశాలు చేసినట్లు మెప్మా సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ధర్మవరం మున్సిపాలిటీలో అనేక బ్యాం కుల్లో ఇలాంటి నకిలీ గ్రూపులు, నకిలీ సభ్యులతో కోట్ల రూపాయలు రుణాలు పొంది తప్పించుకు తిరుగుతున్న నకిలీ సభ్యులతో అనేక బ్యాంకుల్లో రుణాలు రికవరి కాక దివాలాకు దారి తీసే పరిస్థితి ఉందని స్వయంగా బ్యాంకు మేనేజర్లే చెప్పుకొని బాధపడడం చర్చనీయాంశంగా మారింది. అధికారులు ఇప్పటికైనా విచారణ జరిపి ఈ ననకిలీ గ్రూపు సభ్యుల రుణాల వెనుక పాత్రధారులు, సూత్రధారులను కనిపెట్టి చర్యలు తీసుకోవాలని డ్వాక్రా సం ఘాల మహిళలు వేడుకుంటున్నారు. అసలైన మహిళ సంఘాల సభ్యులకు అర్హత ఉండే కూడా రుణాలు పొందలేకపోతున్నామని ఇలాంటి కుంభకో ణాలకు పాల్పడే వారికి మాత్రం మెప్మా అధికార, సిబ్బంది సహకరించడం ఏంటని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ధర్మవరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో రుణాల పేరుతో జరిగిన గోల్మాల్ వ్యవహారం ఆ శాఖ పిడి విజయలక్ష్మి దృష్టికి రావడంతో హుటాహుటిన ధర్మవరం మున్సి పల్ కార్యాలయానికి చేరుకుని సిబ్బందితో గోప్యంగా సమావేశం నిర్వ హించారు. వార్త ప్రతినిధులు మున్సి పల్ కార్యాలయానికి చేరుకుని విచారణ జరుగుతున్న దృశ్యాలను ఫోటోలు తీసేందుకు అనుమతి కోరగా విషయం గ్రహించిన పిడి అక్కడి నుంచి అప్పటి ికప్పుడు సమావేశం ముగించి బయల్దేరి వెళ్లిపోయారు. ఇంత జరుగుతున్న మెప్మా అధికారులు మాత్రం నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## నగరంలోని 10వ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మున్వర్ మృతి
### - సంతాపం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీప్రదాన కార్యదర్శి మున్వర్ అనారోగ్యంతో మృతి చెందాడు. పదేళ్లపాటు ప్రధాన కార్యదర్శి టిడిపికి విశేష సేవలందించిన మున్వర్ మృతితో పార్టీలో విషాధం నెలకొంది. మున్వనర్ మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్‌తోపాటు పార్టీ నాయకులు అశోక్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మాజీ కార్పోరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, ఇతర నాయకులు మున్వర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంచెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తరపున 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. మున్వర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అండగా ఉంటారన్నారు. మున్వర్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు.

## రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహణకు ప్రణాళికలు

**మొదటిపేజీ తరువాయి ...** సదస్సు నిర్వహించే గ్రామానికి ముందు రోజే వెళ్లి గ్రామానికి సంబంధించిన పి జి ఆర్ ఎస్ అర్జీలను ఎన్ని ఉన్నాయని, ఎన్ని పరిష్కారం అయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని ఎప్పుడు పూర్తి చేస్తారని గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామానికి సంబంధించి సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ముందస్తుగానే తెలుసుకోవాలని అన్నారు. తెలుసుకున్న తర్వాతనే స్పష్టతతో గ్రామ సభకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్తులు అడిగిన సమస్యను స్పష్టతతో సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు సంబంధించిన సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుకు సంబంధిత అధికారులు కచ్చితంగా హాజరు కావాలని, సభలో వచ్చిన అర్జీలను నమోదు చేసుకోవడానికి పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని, సంబం ధిత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రెవెన్యూ కు సంబంధించిన అన్ని రికార్డులు, డాక్యుమెంట్లు, కంప్యూటర్లు తదితరాలను ఉంచుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల విధివిధానాలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ల్యాండ్ సర్వే రికార్డుల ఏడి విజయశాంతి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యకృషీవలుడు గుండుమలకు ఏ పదవి వరించునో--!

## కోట్ల కనుల ఆశతో నియోజకవర్గ ప్రజల నిరీక్షణ

## తేదేపా విజయసాధన గుండుమల చతురతే--!

మడకశిర డిసెంబర్ 04 ప్రభాతవార్త; రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఒక్కొక్కటిగా నామినేటెడ్ పదవులను భర్తీ చేసేపనిలో నిమగ్నమైన వేళ మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కీలక వ్యక్తి నిరంతర శ్రామికు డు, అవిశ్రాంత అభివృద్ధి పోరాట యోధుడు, నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న ఏకైక నాయ కుడు గుండుమల



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



చంద్రబాబుతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




బాబుతో నేను అంటూ పోరాటం చేస్తున్న గుండుమల

తిప్పేస్వామికి ఏపదవి వరించనుందోనని నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత నుండి గుండుమల తిప్పేస్వామికి రాజ్యసభసభ్యుడిగా పదవి దక్కనుందని కొందరు తిరిగి శాసనమండలి సభ్యునిగా ఇచ్చి మంత్రిని చేస్తారని మరికొందరు బహిరంగంగా చర్చించుకొంటున్నారు. ఇక ఈమధ్యనే గవర్నర్ మార్పు జరుగుతుందని గవర్నర్ పదవికి ఎంతో మంది సీనియర్లు పోటీ ఉన్నా కొత్త వ్యక్తులకు ఇస్తారని అందులో బిసీలకు ఇచ్చే అవకాశం ఉందని నెట్టింట ప్రచారం సాగుతుండడంతో గుండుమల బిసీ కాబట్టి గుండుమలకు గవర్నర్ పదవి దక్కే అవకాశం లేకపోలేదులే అనే ఆలోచనలో కూడా నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనా నారాచంద్రబాబు నాయుడు గుండుమలకు ఏదో ఒక్క పదవి ఖచ్చితంగా ఇస్తారని నమ్మకంతో నియోజ కవర్గ ప్రజలు ఉన్నారు. గత ఎని క్నల్లో తెలుగుదేశం పార్టీ విజయసాధనలో గుండుమల చతురతే విజయానికి కారణమని రాష్ట్రమెరిగిన సత్యం. కేవలం 18 రోజుల్లో ప్రచారం చేసి విజయం సాధించారంటే గుండుమల ఎంత కృషి చేశాడో ఎటువంటి రాజకీయ చతురతను ప్రదిర్శం చాడో అంతు చిక్కని రహస్యం ఆవిజయ రహస్యం ఆయనకు మాత్రమే తెలుసునని ప్రజలు అంటున్నారు. విజయం సాధించామన్నది మాత్రం అందరికి తెలుసు ఆవిజ యం వెనుక అంతర్మధనం ఆయనకు మాత్రమే ఎరుక. నిర్దేశిత విజయాన్ని మడకశిర ప్రజల సహకారంతో ఎంఎస్.రాజును గెలిపించి నారాచంద్ర బాబునాయుడుకు బహుమతిగా అందించి తన విజ్ఞతను చాటుకొన్నాడు గుండుమల తిప్పేస్వామి. తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్ర బాబునా యుడు, యువనేత నారాలోకేష్‌లకు గుండుమల సిన్సీయారిటి మీద అపార నమ్మకం ఉందనేది ప్రజల విశ్వాసం. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సమయం లో నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. మడకశిర అభివృద్ధి విషయంలో ప్రతిపక్షం అధికారంలో ఉన్న కూడా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు ప్రజలకోసం చేసిన ఈయన కృషి అనిర్వచనీయం. తనే స్వయంగా రోడ్ల ఏర్పాటుకోసం కిలోమీటర్ల మేర నడచిన నాయకుడు గుండుమల. 2019 ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైతే ఓటమిని దిగమింగు కొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి వారిని ఉత్తేజపరుస్తూ కార్యక్రమాలి న్న నిర్వహించి తెలుగుదేశం పార్టీ ఉనికిని మరింత రెట్టింపు చేసి ప్రజలకు కార్యకర్తలకు భరోసా ఇచ్చిన ఘనత గుండుమలది. ప్రతిపక్షం రాజ్యమేలుతున్న కాలంలో అధిష్ఠానం ఆదేశాలమేరకు బాదుడే బాదుడు. ఇదేంఖర్మ, సెల్ఫీ ఛాలెంజ్, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, రోడ్లు సరిగా లేవని పాదయాత్రలు. కుటుంబ సాధికార సారథులతో ఓటరు లిస్టు వెరిఫికేషన్‌లు, మహాశక్తి కార్యక్రమాలు, జిల్లా స్థాయి సదస్సులు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, జయహోబీసీ, బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజలు మరియు పార్టీ అభిమానుల సహకారంతో అంచనాలకు మించి విజయవంతం చేసి రాష్ట్ర స్థాయిలోటాప్ 10లో నిలిపిన ఘనత గుండుమల తిప్పేస్వామిది. నారాచంద్రబాబునాయుడు అరెస్టైన సమయంలో చంద్రబాబు విడుదల కోసం బాబుతో నేను అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా రిలేదీక్షలు, రిలే నిరాహారదీక్షలు, పాదయాత్రలు, మౌన దీక్షలు, దేవాలయాలలలో ప్రత్యేకపూజలు, మసీదులో నమాజులు, చర్చిలలో ప్రార్థనలు లాంటి ఎన్నో కార్యక్రమాలను 52 రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా అవిశ్రాంత పోరాటాలు చేసి అందరి మదిలో నిలిచిన మరపురాని మరచిపోలేని వ్యక్తి గుండుమల తిప్పేస్వామి. ఇక ఎన్నిక ల్లో గెలిచిన తరువాత ఎమ్మెల్యే ఎంఎస్. రాజుతో కలసి నియోజకవర్గం అభి వృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మడక శిరకు దొరికొన ఆణిమ్యుతం అని ప్రజలు అంటున్నారు. గుండుమల సినీయా రిటీ ఎమ్మెల్యే సిన్సియారిటీతో మడకశిర మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజల విశ్వాసం. గుండుమల సారధిగా ఎమ్మెల్యే పార్థుడుగా ఉత్సాహంతో మడకశిరను రాష్ర ంలోనే గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేస్తారని నియోజ కవర్గ ప్రజలు విశ్వసిస్తున్నారు. ఇంతటి ప్రజాభి మానం పార్టీపై విధేయత కల్గిన గుండుమల తిప్పేస్వామికి నారాచంద్రబాబు నాయుడు ఏపదవిని ఇస్తాడోనని కోట్ల కనులతో నియోజకవర్గ ప్రజలు నిరీక్షిస్తున్నారు.

# జగన్ ఎదుట మరోసారి హిందూపురం వైసిపి పంచాయతీ

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విభేదాలున్న క్రమంలో మరోసారి తాడేపల్లి వేదికగా ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముందు ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకున్నట్టు సమాచారం.

విజయవాడలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రాష్ట్రస్థాయి పార్టీ నాయకులు, ఇన్చార్జిలు, కోఆర్డినేటర్ల సమావేశం తదితరుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం జగన్ ను గ్రూపుల వారీగా కలిశారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక, గుడ్డంపల్లి వేణు రెడ్డి, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులైన కౌన్సిలర్ శివకుమార్ తదితరులు కలిశారు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొల్లకుంటలో ఇటీవల తమ కుటుంబీ కులపై టిడిపి నాయకులు దాడి చేసి కొట్టారని స్థానిక నాయకుడు శివశంకర్ రెడ్డి, కుటుంబీకులు జగన్ ను కలిసి తమ ఆవేదనను వివరించారు. పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చినట్టు తెలిసింది. మరోవైపు పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నవీన్, మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి, లేపాక్షి జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ నారాయణస్వామి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి పార్టీ అధినేతను కలిశారు. పార్టీ ఇన్చార్జి పై పలు ఫిర్యాదులు చేసినట్టు తెలిసింది. పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



జగన్ ను కలిసిన దీపిక తదితరులు



జగన్ ను కలిసిన దీపిక తదితరులు

# పొలం పిలుస్తోంది కార్యక్రమం..పాల్గొన్న ఎమ్మెల్యేపరిటాల సునీత

రామగిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రామగిరి మండలంలో బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యవసాయ అధికారులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు.. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలను రక్షించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు.. వరి పంట ప్రస్తుత గింజ గట్టిపడే దశ నుంచి కోత దశ వరకు ఉందన్నారు.

ఈ వర్షానికి కోత దశలో ఉన్న వరి పంటను కోయరాదు. అంతకు ముందే కోసినట్లైతే వదులుగా పెట్టుకున్నట్లైతే గింజలు నల్లబడకుండా మొక్క గింజలు మొలకెత్తకుండా ఉండడానికి 20 కెజిల ఉప్పు ద్రావణం చెల్లుకోవలెను ఒకవేల గింజి దశలో పడిపోయినట్లైతే నీరు బయటికి తీసివేంవలెను, గింజల మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం వెన్నెల పైన వెన్నులలపైన పిచికారి చేయవలెను. దీనివలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయి. కంది పంట ప్రస్తుతం పూత దశ నుంచి క ఆయ దశ వరకు ఉన్నది. ఈ వర్షానికి పూత కొంత వరకు రాలేదని ఆస్కారం ఉంది. కావున రాలకుండా ఉండడానికి ప్లాన్ ఆఫ్‌పిక్స్ 1.0 మిల్లీమీటర్ నాలుగు లీటర్ల నీటిలో పిచికారి చేయవలెను. పూత దశ రాకపోతే పొటాషజ యం నైట్ రేట్ 5.0 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచకారి చేయవలెను. కందిలో మార్కు లు మచ్చల పురుగు ఉన్నట్లైతే క్లోరి పైరిపాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా హసీపేట్ 1.5 గ్రాములు లీటర్‌నీరు కలిపి పిచికారి చేయ వలెను. పైన తెలి పిన మందుకు కంట్రోల్ కాన ప్పుడు కోరాజిన్ 0.3 ఎంఎల్ లేదా ఇండాక్ష కార్స్ 10 మిల్లీ లీటరు లేదా స్పైనోసాడ్ 0.3 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. ఈ వర్షాలు పంటలకు ముఖ్యంగా వేరుశనగ మొక్కజొన్న వరి, శనగ పంటల కు అనుకూలం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రామసుబ్బయ్య మండల వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్‌రామగిరి నరేష్, రామ్మోహన్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# రుద్రంపల్లిలో ఇంటి పైకప్పు కూలి ముగ్గురు మృతి

## న- భార్యాభర్తలు గంగన్న, శ్రీదేవి కూతురు సంధ్య శిథిలాలలోనే మృతి

కుందుర్పి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని రుద్రంపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలి భార్యాభర్తలతోపాటు కూతురు మృతి చెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. సంఘటన స్థలాన్ని సందర్శించి సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగన్న(45) శ్రీదేవి(40), భా ర్యాభర్తలు వ్యవసాయంపైనే ఆధార పడి జీవిస్తున్నారు. వీరికి 9వ తరగతి చదువుతున్న సంధ్య(14) ఈశ్వర్(19) సంతానం ఉన్నారు. మంగళవారం గంగన్న శ్రీదేవి కూతురు సంధ్య ఒక గదిలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఇంటి పై కప్పు ఒక్కసారిగా కూలిపోయి నిద్రిస్తున్న వారిపై పడడంతో ఆ ముగ్గురు శిథిలాల మధ్యనే తుది శ్వాస విడిచారు. కొడుకు ఇంటిలో లేకపోవడంతో ఈశ్వర్ ఒక్కడే బ్రతికి పోయాడు. తల్లి తల్లి మంగళవారం రాత్రి ఆ కుటుంబానికి కాలరాత్రి కావడంతో ఊరంతా ఉలిక్కిపడింది. బుధవారం ఉదయం గంగన్న తల్లి ముత్యాలమ్మ కొడుకు ఇంటికి వెళ్లి చూడగా మిద్దె కూలి మృతి చెందిన సంఘటన తెలుసుకొని గుండెల్లో బాదుకుంది.

ఈ సంఘటన సమాచారం దావనలంలో గ్రామం మండ లమంతా వ్యాపించింది. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తీవ్ర దిగ్భ్రాం తి గురై మృతుని కుటుంబానికి 50వేల రూపాయలను మట్టి ఖర్చు లకోసం తక్షణ సహాయంగా అందజేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కంబదూరు రామ్మోహన్ చౌదరి అమిలినేని లక్ష్మీ నారాయణ కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతుని కుటుంబీకులకు 50 వేల తక్షణ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కుటుంబంలో ఒకే ఒక్క వారసుడుగా మిగిలిన కొడుకు ఈశ్వర్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తా మని ప్రభుత్వం తరఫున పక్క గృహాన్ని నిర్మించి ఇస్తామని ఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, కుందుర్పి తహసిల్దార్ శ్రీనివాసులు, కుందుర్పి ఎస్సై నాగేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సహాయాల్ని కుటుంబానికి అందజేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృత దేహాలను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం రుద్రంపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సంఘటన గ్రామములో తీవ్ర విషాదఛాయలను నింపింది.



రుద్రంపల్లిలో ఇంటి పై కప్పు కూలిన దృశ్యం



మృతి చెందిన సేవలను పరిశీలిస్తున్న దృశ్యం



50 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందిస్తున్న దృశ్యం

# దొంగ దొంగ వచ్చాడే అన్నీ దోచుకు పోతాడే..!

## - పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు - మారణాయుధాలతో దోపిడీ

## - రాత్రిపూట గస్తీలు అంతంత మాత్రమే - బిక్కుబిక్కుమంటున్న పట్టణ ప్రజలు

మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త,

పట్టణంలో వరుస కోరిలకు దొంగలు రెచ్చిపోతున్నారు ఇల్లు. దుకాణాలతో పాటు పోలీసు కార్యాలయాల సమీపంలోనూ దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. దొంగలు కత్తులు , రాడ్లు . మారణాయుదారాలు తీసుకువెళ్లి చోరీలకు పాల్పడుతుం డడంతో పట్టణ ప్రజల ప్రయాం దోళన చెందుతున్నారు . పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా బీట్లు బృందాలు ... ఎక్కడికక్కడ సిసి కెమెరాలు ఉన్న దొంగతనాలు నియంత్రించడంతో పోలీసులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు . రెండు నెలల క్రితం పట్టణంలోని మారుతీ నగర్ శ్రీ అపాంజనేయ స్వామి దేవాలయంలో ఉండి కూడా గుర్తుతెలియని దొంగలు దొంగలించుకొని వెళ్ళరు . మడకశిర పట్ట ణంలో దాదాపు మూడు మెడికల్ షాపులు . మూడు కిరాణా షాపులు. మంగళవారం రాత్రి ఒక కారులో దొంగల ముఠా వచ్చి అందిన కాడికి దోచుకెళ్ళినట్లు షాపులో యజమానులు పేర్కొన్నారు.

ఇల్లుకు తాళం వేసి ఊరుకు వెళ్లాలంటే భయ ం. మెడలో బంగారు నగలు వేసుకుని, శుభ కార్యాలకు పోదామంటే వెన్ను లో వణుకు. బండి బయట పార్క్ చేద్దామంటే గుండె దడదడ. నమ్ముకున్న దేవుడి హుండీలో డబ్బు వేద్దామంటే, మనస్సులో హుండీ భద్రతపై అను మానాలు. ఈ భయాందోళనల అన్నింటికీ కారణం విచ్చలవిడి దొంగత నాలు. పెట్రేగుతున్న అసాంఘిక శక్తుల ఆగడాలు. సమాజంలో రోజురోజుకు కరవవుతున్న ప్రజా రక్షణ. ఇలాంటి భయం భయం పరిస్థితులే మడకశిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోను నెలకొంటున్నాయి. గతంలో ఎన్నడులేని విధంగా, స్థానికంగా దొంగతనాలు తరచూ జరగడం ఆందోళన కలిగిస్తుంది. మడకశిర పట్టణంలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ నియోజకవర్గం కు కర్ణాటక రాష్ట్రాలకు ఈ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు సరిహద్దులుగా ఉన్నాయి. భిన్న సంస్కృతుల జనసంచారం ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. వెసులుబాటు కోసం జనం స్థిర నివాసం ఏర్పర్చు చుకోవడం, వివిధ పనుల నిమిత్తం జన సంచారం ఎక్కువైంది. ఇదే అదన ంగా దొంగల ముఠాలు పెట్రేగుతున్నాయి. యథేచ్ఛగా దొంగతనాలకు పాల్ప డుతున్నారు. పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పట్టుకోండి చూద్దాం అనే రేంజ్ లో రెచ్చిపోతున్నారు. పక్కా రెక్కితో తాళం వేసిన ఇళ్ళు దొచేస్తున్నా రు. బైకుపై వచ్చి మెడలోని బంగారు గొలుసులు తెంపుకెళుతున్నారు. ఇంటి బయట బైక్ పార్క్ చేస్తే ఎత్తుకెలుతున్నారు. ఇలాంటి దొంగతనాలు మరింత పెరిగాయి. అధునాతన సాంకేతికతతో పోలీసులు కొన్ని కేసులు ఛేదిస్తున్నా, చాలా కేసులు అపరిష్క ృతంగానే ఉంటున్నాయి. స్థానిక దొంగల ఆట కట్టిస్తున్నా పోలీసులకు,దొంగల ముఠా ఆగడా లకు అడ్డుకట్ట వేయలేకపో తున్నా రు.దీంతో బాధిత కుటుంబాలకు బాధలు తప్పడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు . ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు స్పందించి మడకశిర పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాలను చేదించి . దొంగలను పట్టుకుని దొంగతనాలను అరికట్టాలని ప్రజల కు రక్షణ కల్పించాలని నియోజకవర్గ ప్రజలు చేతులు జోడించి ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



మెడికల్ షాప్ లో చోరీకి పాల్పడుతున్న దొంగలు




కిరాణా షాప్ తాళాలు పగల కొట్టిన దొంగలు

# మార్కెట్ ధరకు కందులు కొనుగోలు - జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబర్ 4, ప్రభాతవార్త

జిల్లాలో రైతుల వద్ద నుండి ప్రతి రోజు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధరకు కందులు కొనుగోలు చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 2024 -25 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి ఖరీఫ్ సీజన్‌లో కందుల కొనుగోలు గురించి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా స్థాయి కొనుగోలు కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో కందుల కొనుగోలుకు కృషి చేయాలన్నారు. గురువారం నుండి కంది కొనుగోలుకై ఆర్.యస్.కేలలో రైతుల పేర్లు నమోదు ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. డి.ఆర్.డి.ఎ పిడి, డి.సి.ఓ, డి.సి.యం.యస్‌లు వారికి కేటాయించిన కొనుగోలు కేంద్రాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని సూచించారు. ఎపి మార్క్ ఫేడ్ వారికి గోదాముల వద్ద మరియు కొనుగోలు కేంద్రాలలో జరుగు కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూసుకో వాలని, కొనుగోలుకు అవస రమైన గోనె సంచులను కొనుగోలు చేసిన పంట ను గోదాములకు రావాణ చేయుటకు, భద్రపరచుటకు గోదాములు సిద్ధముగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, జిల్లా మార్కెటింగ్ అధికారి, డి.ఆర్.డి.ఎ పిడి నరసయ్య, జిల్లా రావాణ శాఖ అధికారి మధుసూధన్, జిల్లా సహకార శాఖ అధికారి, జిల్లా సరఫరా శాఖ అధికారి, మేనేజర్, డి.సి.యం.యస్, మేనేజర్ యస్. డబ్ల్యు.సి, ఎల్, ఇతర సంబంధించిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

# విరివిగా రుణాలు మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

పుట్టపర్తి , డిసెంబర్ 4 ప్రభాతవార్త

జిల్లాలోని రైతులు, చేనేత కార్మికులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 2024 2025 త్రైమాసిక (సెప్టెంబర్ మాసపు) ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లక్ష్య సాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అన్ని శాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్ల భాగస్వామ్యంతో జిల్లాలో స్థిరమైన వృద్ధిరేటు సాధనకు కృషి చేద్దామన్నారు. బ్యాంకర్ల సమావేశానికి ప్రతి బ్యాంకు తరపున కచ్చితంగా ఆయా బ్యాంకులో ప్రతిని ధులు కచ్చితంగా సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. పిఎంజిఈ, చేనేత కార్మికులు, ఎస్సీ ఎస్టీ ప్రజలకు విరివిగా రుణాల అందజేయాలని తెలిపారు, రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచుకోకుండా త్వరితగతిన అర్హులైన నిరుపేదలకు రుణాల మంజూరు చేయాలని ఆదేశి ంచారు. కరువు మండలాల్లో పంట రుణాల రీషెడ్యూల్ చలామణి చేసేం దుకు. జిల్లాలోని అన్ని మండలాల నిష్క్రియ ఖాతాల జాబితాను సమర్పిం చాలన్నారు. చేనేత రంగాల ప్రజలకు రుణాల దరఖాస్తుల జాబితా ను వివిధ బ్యాంకులకు సమర్పించారు. ప్రాసెస్ చేసిన, తిరస్కరించిన, మంజూ రు చేసిన రుణాల సంఖ్య రోజువారీ నివేదికను సమర్పించాలని ఆదేశించా రు. వచ్చే బుధవారం రిమార్క్‌లతో కూడిన వివరాల నివేదికను సమర్పిం చాలని లీడ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్‌తో సమన్వయం చేసుకోవాలని హ్యాండ్ లూమ్స్ ఏ డీకి సూచించారు డీసీసీ సమావేశానికి రెండు రోజుల ముందు అన్ని సమస్యలతో కూడిన నోట్‌ను అందరు హెచ్ ఓడీలు అందించాలన్నారు. అన్ని సాంఘిక సంక్షేమ పాఠశాలలకు సిస్టమ్‌లు, ఇక్లాస్ రూమ్‌లను నిర్వహించడానికి వివిధ బ్యాంకర్లందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం వివిధ బ్యాంకుల్లో రూ.10255కోట్లు డిపాజిట్ ఉండగా, ఇందులో రూ .17970 కోట్లు వివిధ రీతిలో రుణాలు మంజూరు అయ్యాయన్నారు. సిడి రేషియో 175.23/ నిష్పత్తి ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న , సన్న కారు రైతులకు రూ. 4966కోట్లు రుణాలు మంజూరు, లీలీలీని 730 కోట్ల రుణాలు, హౌసింగ్ 20 కోట్ల రుణాలు, ఎస్సీ ఎస్టీ ప్రజలకు 835 కోట్లు ఇస్తున్నారని, పీఎం ముద్ర లోన్లు 238 కోట్ల మంజూరైనట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో ఎల్ డి ఎం రమణ కుమార్, జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మ మ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై వి సుబ్బారావు, డిఆర్డిఏ పి డి నరసయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, చేనేత జౌళి శాఖ అధికారి కృష్ణయ్య, ఆర్బిఐ ఎల్డిఓ గిరిధర్, నాబార్డ్ డీడీఎం అనురాధ, ఏపీజీబీ రీజినల్ మేనేజర్ రమేష్, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,వివిధ బ్యాంకులకు సంబంధించిన ప్రతినిధుల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చేతన్

# టీచర్ మదమంచి శైలజపై డిప్యూటీ డీఈవో విచారణ

**మొదటిపేజి తరువాయి ...** కావడం, అందుకు అదే సామాజిక వర్గానికి చెందిన ఓ టీచర్ సహకరించారని భావించారు. హైస్కూల్- కాలేజ్‌కు మధ్యలో ఉన్న చిన్న గేట్ ఉండటం వలన పలు సమస్యలు వస్తాయని, అందువలన ఆ గేట్‌ను మూసివేయాలని చెప్పినందుకు, సోషియల్ టీచర్‌పై పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు హెచ్‌ఎంకు ఫిర్యాదు చేయడం వెనుక కూడా ఆ టీచరే ఉన్నారని ఆ మహిళా టీచర్ భావించి ఎలాగైనా ఆయన్ను దెబ్బతీయాలని మనసులో పెట్టుకొని కేవలం తాను చెప్పినట్లు పది మంది విద్యార్థినులతో తమను ఆ టీచర్ ఎక్కడ పడితే అక్కడ తాకుతున్నారని చెప్పినట్లు చెప్పించి ఆడియో రికార్డింగ్‌లను ఇతరులకు షేర్ చేసినట్లు పలువురు టీచర్లు చర్చించుకుంటున్నారు. ఆ మహిళా టీచర్ ఉద్యోగంలోకి చేరినప్పటీ నుంచి వివాదస్పదమేనని, ఇతర పాఠశాలలో కేవలం రెండేళ్లు కూడా పనిచేయకుండానే తిరిగి గవర్నమెంట్ ఆర్డర్‌తో కెవెస్ఆర్ పాఠశాలకు వచ్చి అనవసరమైన గొడవలు సృష్టిస్తుందని పలువురు విద్యాశాఖ ఉద్యోగులు, టీచర్లు ఆరోపిస్తున్నారు.

**ఆడియో రికార్డింగ్‌లపై ఆరా తీసిన జిల్లా జడ్జి :**

విద్యార్థినిల వాయిస్ రికార్డింగ్‌లపై జిల్లా జడ్జి డీఈవో యం.ప్రసాద్ బాబు, కెవెస్ఆర్ హైస్కూల్ హెచ్‌ఎం నారాయణను పిలిపించి ఆరా తీశారు. ఇందుకు సంబంధించి విచారణ నివేదికతో గురువారం రావాలని సూచించినట్లు సమాచారం. అలాగే టూటౌన్ పోలీసులు కూడా హెచ్‌ఎంను స్టేషన్‌కు పిలిపించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా డీఈవో ఆ పాఠశాలకు వెళ్లి టీచర్లతో సమాచారం నిర్వహించి విభేదాలు లేకుండా, కలిసి కట్టుగా పనిచేయాలని, మీ వ్యక్తిగతంగా కక్షలు పెట్టుకొని మంచి గుర్తింపు ఉన్న పాఠశాలకు చెడ్డ పేరు తీసుకువస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**టెన్షన్...టెన్షన్ :**

కెవెస్ఆర్ పాఠశాలలో ఒకే రోజు రెండు వేర్వేరు విచారణలు జరిగాయి. డిప్యూటీ డీఈవో, ఐసీడీఎస్ పీడీ విచారణ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నాయి. అయితే ఆ నివేదికలో ఏముందోనని, ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని విద్యాశాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# కొండుపల్లిలో ప్రజాభిప్రాయసేకరణ




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వినూత్న

పెద్దవడుగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని కొండుపల్లి గ్రామంలో బుధవారం ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వినూత్న హాజరయ్యారు. కొండుపల్లి గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 605లో శ్రీరామ మైనింగ్ కంపెనీ యజమానులు డోలమైట్ స్టీటైట్ రాయిని తరలించేందుకు అనుమతులు కోరగా గ్రామంలో ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ భూగర్భగనులు చేపట్టే యజమానులు కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వారికి సౌకర్యాలు కల్పించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, తహశీల్దార్ ఉషారాణి, ఆర్ఐ లహరిక, విఆర్ఓలు రామాంజినేయులు, సుదర్శన్‌రెడ్డి, పలు ఎన్‌జిఒ సంఘాల వారు పాల్గొన్నారు.

# మార్కెట్ కాంప్లెక్స్ రూపురేఖలు మారుద్దాం

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మార్కెట్ కాంప్లెక్స్ రూపురేఖ లు మారుద్దామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కూరగాయలమార్కెట్ కాంప్లెక్స్‌లో మున్సిపల్ కమీష్నర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ లోని వ్యాపారులతో సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్‌లో వున్న సమస్యలను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్‌లో ఖాళీగా వున్న షాపులపై అధికారులతో చర్చించారు. కాంప్లెక్స్ మొత్తం శుభ్రంగా వుంచుకోవాలని, బైకుల పార్కింగ్ విషయంలో అసహనం వ్యక్తం చేశారు. జనవరి 1వతేదీ నుండి సిస్టంను మారుస్తున్నట్లు అందరూ తప్పకుండా వాటిని పాటించాలంటూ వ్యాపారస్తులకు ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్‌లోని వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది, జె.సి అనుచరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి